

ఎమ్మెల్సీగా సుధాకర్‌ను గెలిపించండి



సింగర్భలో ప్రచారం చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కోరారు. సింగర్భ పంచాయతీ పరిధిలో ఆమె సోమవారం ప్రచారం చేశారు. పట్టభద్రుల ఓటర్లను కలసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు,పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఎన్. మత్స్యకొండంనాయుడు, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, కొండమ్మ, మండల కన్వీనర్ కల్యాణం, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ నాగూరుబాబు, కొండబాబు పాల్గొన్నారు.

హుకుంపేట: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేసి గెలిపించాలని స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం కోరారు. ఉప్ప ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద, ఉప్ప,పేడ రాయి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం కార్యదర్శి కోరాబు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా కార్యదర్శి ఎల్.బి. కిరణ్‌కుమార్,మండల కన్వీనర్ పట్టాసి సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధకర్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు సంతవలస,కించుమండ,బల్లుగుడ,కోసంగి తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచ్ నాగేశ్వరరావు,ఉపసర్పంచ్ జగ్గునాయుడు, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, గ్రామ సచివాయ మండల కన్వీనర్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

సీలేరు : దుప్పులవాడ ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సోమవారం ధర్నా చేశారు. నలుగురు టీచర్లలో ముగ్గురిని వేరే పాఠశాలకు బదిలీ చేశారు. మిగిలిన ఉపాధ్యాయుడు సోమవారం సెలవుపెట్టారు. దీంతో పాఠశాల తెరవలేదు. ఈ విషయం తెలియక విద్యార్థులు పాఠశాల ఎదుట నిలబడడంతో గమనించిన తల్లిదండ్రులు ధర్నాచేశారు. ఎంఈవో చంద్రశేఖర్ పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళనకారులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. సర్పంచ్ కె.కుమారి మాట్లాడుతూ తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

వీఆర్‌పురం: వీఆర్‌పురం మండల సర్వసభ సమావేశాన్ని మంగళవారం మండల పరిషత్ సమావేశమందిరంలో నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఆర్.ఫణీంద్ర తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు.





































